క్లుప్తంగా

ఘనంగా పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: పట్టణంలోని పాతబస్టాండ్‌లో నిర్మించిన పోలేరమ్మ ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, పార్టీ యువనేత మంజునాథరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వీరిని ఆలయ నిర్వాహకుడు మేస్త్రీ దొడ్డప్ప శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రసాదాలను అందజేశారు. ఆలయాన్ని సుందరంగా నిర్మించేందుకు శ్రమించిన ఆలయ నిర్వాహకుడు మేస్త్రీ దొడ్డప్పతో పాటు దేవి భక్తమండలి సభ్యులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులందరినీ ఎమ్మెల్యే అభినందించారు.

ప్రభుత్వ ఖాజీకి సన్మానం



మాట్లాడుతున్న ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ లబ్బుల్ హసిజ్

గార్లదిన్నె: కల్లూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత మహమ్మద్ లాడెన్ బాషా కుమారుడు మహమ్మద్ అబ్దుల్ హసిజ్‌ను కల్లూరు మేజర్ పంచాయతీ ఖాజీగా ప్రభుత్వం నియమించింది. బుధవారం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అబ్దుల్ హసిజ్‌ను పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మహమ్మద్ అబ్దుల్ హసిజ్ తమ ఎంపికకు సహకరించిన ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ముస్లింలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.

డ్రైనేజీ మరమ్మతు పరిశీలన



పనులను పరిశీలిస్తున్న నాయకులు

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని రెండవ వార్డులో జరుగుతున్న అండర్ డ్రైనేజీ మరమ్మతు పనులను బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు పరిశీలించారు. తన సొంత వ్యయంతో చేయిస్తున్న పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కౌన్సిలర్ ఫయాజ్‌బాషా కార్మికులకు సూచించారు. నాయన వెంట వక్ఫ్‌బోర్డు చైర్మన్ షాషావలి, వైస్ చైర్మన్ మహబుబ్‌బాషా, నాయకుడు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, ముస్లిం మతపెద్దలు ఉన్నారు.

శ్రీశైలానికి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

తాడిపత్రి అర్బన్: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తాడిపత్రి డిపో నుంచి శ్రీశైలానికి ప్రత్యేక సర్వీసులను నడుపనున్నట్లు డీఎం శంకర్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రోజూ ఉదయం 7.30 గంటలకు తాడిపత్రి నుంచి బయలుదేరి సాయంత్రం 5 గంటలకు శ్రీశైలానికి చేరుకుని తిరిగి మరుసటి రోజు ఉదయం 10 గంటలకు శ్రీశైలం నుంచి బయలుదేరి సాయంత్రం 6 గంటలకు తాడిపత్రికి చేరుకుంటుందని తెలిపారు. త్రిలింగ దర్శనం కోసం(యాగంటి, మహానంది, ఓంకారం) ప్రతి సోమవారం ఉదయం 6 గంటలకు బస్సు సర్వీసులను నడుపనున్నట్లు పేర్కొన్నారు. శబరిమలకు కూడా సర్వీసు నడుపుతామని తెలిపారు. వివరాలకు 7382860183, 7382861803 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మండలాభివృద్ధికి కృషి చేయండి



మాట్లాడుతున్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి

యాడికి: అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ బొంబాయి ఉమాదేవి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు ఆయా శాఖల ప్రగతిని చదివి వినిపించారు. గ్రామాల్లో విద్యుత్ సరిగ్గా ఉండటం లేదని ప్రజాప్రతినిధులు విద్యుత్ ఏఈ రాజారావును నిలదీశారు. ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చొరవతో ప్రభుత్వ నిధులు కేటాయించి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అధికారి ప్రజలకు అందించాలన్నారు. ఈఓఆర్‌డీ వెంకటేశ్వర్లు వైస్ ఎంపీపీ చెన్నప్ప, తూట్రాళ్లపల్లె సర్పంచు సంజీవరాయుడు, ఎంపీటీసీలు వెంకట నాయుడు, నాగరాజు, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి



పెరవలి సచివాలయం వద్ద సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



గుత్తి ఆర్ఎస్‌లో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు



తాడిపత్రి మండలం ఇగుడూరులో సంక్షేమ పథకాల బోర్డును అవిష్కరిస్తున్న దృశ్యం

• ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుధవారం పెరవలి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును అవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో పార్టీల కతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలందించారన్నారు. పేదలకు సంక్షేమ పథకాలందాలంటే జగనన్న మరోసారి సీఎంగా చేసుకుందామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే ఎన్నో ఇబ్బందులు పడేవారన్నారు. కానీ జగనన్న పాలనలో ఎటువంటి వివక్షత లేకుండా పథకాలను అందుతున్నాయన్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, ఎంపీపీ యోగేశ్వరి, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ నరసయ్య, మండల కన్వీనర్ నగేష్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్‌వీ నారాయణ, నాయకులు హేమంతురెడ్డి, నారాయణ స్వామి, వీరనారప్ప, తిరుపాలు, రామాంజినేయులు, టి. నారాయణస్వామి, రామకృష్ణ, తిమ్మప్ప, నాగేంద్ర, నరేష్, ధనాంజనేయులు, రాజశేఖర్ పాల్గొన్నారు.

గార్లదిన్నె: కమలాపురం గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం నుంచి నాలుగున్నరేళ్లలో రూ.16.22 కోట్ల లబ్ధి చేకూరినట్లు ఈఓఆర్డీ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం కమలాపురం గ్రామ సచివాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్ శంకర్ రెడ్డి, గృహసారథి తిరుపాలమ్మ పాల్గొన్నారు.

యల్లనూరు: మండలంలోని చింతకాయమంద-2 సచివాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సర్పంచు సాయికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సర్పంచు గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఈఓఆర్డీ విజయ్‌శేఖర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శులు అనూష, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: చెర్లోపల్లి గ్రామ సచివాలయం వద్ద బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ పక్కీ బీ పాల్గొన్నారు.

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు సచివాలయం(గుత్తి ఆర్ఎస్)లో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, కమిషనర్ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు సచివాలయ పరిధిలోని ప్రజలకు నాలుగున్నరేళ్లలో అందించిన లబ్ధిని వివరించారు. సచివాలయ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ పీరా, జిల్లా నాయకులు గురు ప్రసాద్‌యాదవ్, మధుసూదన్‌రెడ్డి, రాజ్‌కుమార్ రెడ్డి, సీవీ రంగారెడ్డి, మధు పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పామిడి: రామగిరి గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన లబ్ధిని తెలియజేశారు. ఈఓఆర్డీ బీవీ శశికళ, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్, సర్పంచ్ పార్వతి, రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ నీలం కాంతారెడ్డి పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: మండల కేంద్రంలోని సచివాలయం-2 వద్ద సర్పంచ్ గూడూరు వరలక్ష్మి అధ్యక్షతన బుధవారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి, ఈఓపీఆర్‌డీ నాగేశ్వరశాస్త్రి, నాయకులు పాశం రంగస్వామియాదవ్, వెంకటస్వామిగౌడ్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని ప్రజలకు రూ.24 కోట్ల లబ్ధి చేకూరిందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లానేత శేషారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

నార్పల: బి.పప్పూరు సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి సచివాలయ పరిధిలోని ప్రజలకు నాలుగున్నరేళ్లలో అందించిన లబ్ధిని వివరించారు. ఎంపీపీ నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, ఎంపీటీసీ పద్మాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

యాడికి: స్థానిక నం:5 గ్రామ సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఈఓఆర్డీ వెంకటేశ్వర్లు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈఓ ఎర్రిస్వామి, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యుడు వెంకటనాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: నక్కనదొడ్డి గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ బీవీ మాధవి, జెడ్పీటీసీ కదిరప్ప గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీటీసీ ఆంజనేయులు, మండల కన్వీనర్ మోహన్‌రావు, పోలింగ్ బూత్ కన్వీనర్ రాము, సింగిల్ విండో అధ్యక్షుడు సుంకిరెడ్డి పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: ఇగుడూరు గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను జెడ్పీటీసీ రమణమ్మ ఆవిష్కరించారు. సర్పంచ్ రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న చేసిన మేలు అందరికీ చెబుదాం



ఆలూరులో సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



చల్లా సుబ్బరాయుడు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: జగనన్న ప్రజలకు చేసిన మేలును ప్రజలందరికీ చెబుదామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైఎస్సార్‌సీపీ శ్రేణులకు సూచించారు. కుటుంబంలో మంచి జరిగింటేనే ఓటు వేయండి అని ధైర్యంగా గ్రామాల్లో చెప్పాలన్నారు. బుధవారం ఆయన మండలంలోని ఆలూరు, వెలమకూరు, బోడాయిపల్లెలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయనకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో నాయకుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన నాయకులతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్షాల కుట్రలు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేయాలన్నారు. నవరత్నాల పేరుతో ప్రజల ముంగిటికే పథకాలు తెచ్చిన ఘనత జగనన్నదేనన్నారు. ఆలూరు గ్రామంలోని సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీసారు. ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నాయకులు రామచంద్రారెడ్డి, రామేశ్వరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఓబుళరెడ్డి, సుబ్బయ్య, సరస్వతి, మీనాకుమారి మురళీమోహన్‌రెడ్డి, గురుశంకర్ రామకృష్ణ, లింగేశ్వరెడ్డి, , ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు చల్లా సుబ్బరాయుడు

తాడిపత్రి అర్బన్: తాడిపత్రి నియోజకవర్గ తొలి ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిస్వార్థ రాజకీయాలు నిలువుటద్దమైన మాజీ మంత్రి దివంగత చల్లా సుబ్బరాయుడు ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కొనియాడారు. చల్లా సుబ్బరాయుడు 109వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక యల్లనూరు రోడ్డులోని చల్లా సుబ్బరాయుడు సర్కిల్ వద్దనున్న చల్లా సుబ్బరాయుడి కాంస్య విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాబయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, చల్లవారిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న పాలన స్వర్ణయుగం

• ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలన స్వర్ణయుగాన్ని తలపిస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 22వ వార్డ్ ఇన్‌చార్జ్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గాదిలింగేశ్వరబాబుతో కలిసి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేయడంతో పాటు కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణతో పాటు తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, ఇళ్లస్థలాలు మంజూరు చేయించాలని స్థానికులు కోరారు. మున్సిపాల్టీ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కమిషనర్‌కు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ముంగిటకే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సేవలను తీసుకొచ్చిన జగనన్నను మరోసారి ఆశీర్వదించి రాష్ట్ర ప్రగతికి దోహదపడాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జ్ గాదిలింగేశ్వరబాబు, మైనార్టీ సీనియర్ నేత నూర్‌నిజామీ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, కమీషనర్ మల్లికార్జున, పార్టీ యువనేత సి.వి.మంజునాథరెడ్డి, ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జ్ జింకల రామాంజనేయులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, మహిళా విభాగం అధ్యక్షురాలు కెవి.నాగరత్న, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

గార్లదిన్నె: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గార్లదిన్నె ప్రాథమిక పాఠశాల హెచ్ఎం తిలోత్తమ పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి శిరీష, ఉపాధ్యాయులు గుర్రప్ప, శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయాధికారి రవికుమార్‌నాయుడు స్థానిక గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు పుస్తక ప్రాధాన్యతను తెలియజేశారు.

పామిడి: స్థానిక గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయాధికారి సీ వెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. తెలుగు కవులు, తెలుగుభాష ప్రాముఖ్యతతో కూడిన పుస్తక ప్రదర్శన ఆకట్టుకుంది.



తాడిపత్రిలో పుస్తకాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

గుంతకల్లు: పుస్తక పఠనంతో మంచి భవిష్యత్‌కు పునాది పడుతుందని రిటైర్డు తహసీల్దార్ జీఎంవీ చలపతి సూచించారు. 56వ గ్రంథాలయ వారోత్సవాలల్లో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రథమ శ్రేణి గ్రంథాలయాధికారి పి.కమ్మన్న, ప్రముఖ చిత్రకారుడు శ్రీధరన్, సహాయ గ్రంథాలయాధికారి ఏ.హేమలత పాల్గొన్నారు.

గడప వద్దకే సంక్షేమ పాలన

• ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: రాష్ట్రంలో జగనన్న నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల గడప వద్దకే సంక్షేమ పాలన అందిస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం వెంకటాపురం, దయ్యాలకుంటపల్లిలో ఏపీ ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలసి ఎమ్మెల్యే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వారు ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ లబ్ధిని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రజలు పథకాలు పొందడానికి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేశామన్నారు. ఇంటి వద్దకే వలంటీర్లు వెళ్లి అర్హులైన పేదలకు ఏఏ పథకాలు కావాలో వారే దరఖాస్తు చేసి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువేస్తున్నారని తెలిపారు. కులమత రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలన్నారు.

కల్వర్టు నిర్మాణానికి హామీ

వెంకటాపురం గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు పాత ఎస్సీ కాలనీకి వెళ్లేందుకు కల్వర్టు నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో వాటర్ ప్లాంట్, అంకాలమ్మ ఆలయ గోపుర నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఏదైనా కారణాల వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలు రాకున్నా...వాటిని పరిశీలించమని అధికారులను ఆదేశించారు. జెడ్పీటీసీ భాస్కర్, సీనియర్ నేత ఆలూరు రమణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, గువ్వల రాజశేఖర్ రెడ్డి, తహసీల్దార్ రమాదేవి, మండల కన్వీనర్ అంకే నరేష్, సర్పంచ్‌లు రమేష్, పార్వతి, శ్రీనివాస రెడ్డి, నియోజక వర్గం యువ నేత ఆలూరి ఎర్రిస్వామి రెడ్డి, ఎంపీటీసీలు కాలువ వెంకటలక్ష్మి, శివారెడ్డి, కుళ్లాయప్ప, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నాయకులు నార్పల మిద్దె కుళ్లాయప్ప, రమణారెడ్డి, పెద్దిరెడ్డి, రాజారెడ్డి, నారాయణరెడ్డి, వరికూటి కాటమయ్య, మల్లికార్జునరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ



టీబీ రోగులకు పౌష్టికాహారం అందిస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలోని క్షయ విభాగంలో బుధవారం ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సామాజిక కార్యక్రమంలో భాగంగా సుమారు 100 మంది టీబీ రోగులకు అధికారులు పౌష్టికాహారాన్ని అందజేశారు. మెడికల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, డాక్టర్ రాముడు, టీబీ విభాగం అధికారులు దేవదాస్, మన్సూర్ అలీ, ఖాజాబీ, జాఫర్ బాషా, సూపర్ వైజర్లు లాజరస్ ,అమృత లత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నీరు వృథా చేస్తే కుళాయి కనెక్షన్లు తొలగిస్తాం

గుంతకల్లుటౌన్: తాగునీటిని వృథా చేస్తే కొళాయిలను తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున హెచ్చరించారు. బుధవారం ఉదయం గంగానగర్‌లో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పర్యటించారు. కుళాయికి వాల్వ్ బిగించుకోకుండా నీటిని వృథా చేస్తున్న ఓ ఇంటి కొళాయి కనెక్షన్‌ను తొలగింపజేశారు. నీటిని వదిలినప్పుడు వాటర్ మెన్లు, టర్న్‌కాక్‌లు తప్పనిసరిగా ఆయా వార్డుల్లో పర్యటించాలని ఆదేశించారు. ఎంఈ గురప్పయాదవ్, డీఈ రామ్మూర్తి, ఏఈ హరికృష్ణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం



అరటిగెలలను పరిశీలిస్తున్న అధికారులు

యల్లనూరు: ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని అధికారులు పేర్కొన్నారు. వెన్నపూసపల్లిలో రైతులు మీనాక్షి, మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పుల్లారెడ్డి, శ్రావణికి చెందిన అరటి, బొప్పాయి, చీనీ తోటలను బుధవారం గుంటూరు జిల్లా డీఆర్పీ నాగరాజు, స్టేట్ కన్సల్టెంట్ శాస్త్రి, చిత్తూరు జిల్లా డీపీఎం షన్ముఖం పరిశీలించారు. ఈసందర్భంగా వారు ప్రకృతి వ్యవసాయంతో కలిగే లాభాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయం డివిజన్ ఇంచార్జ్‌లు మాధవి, రవీంద్ర, మండల ఇన్‌చార్జ్‌లు దేవేంద్ర, తిరుపాల్, రైతులు పాల్గొన్నారు.

నేడు వరుణయాగం

శింగనమల: వర్షాల కోసం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మరోసారి వరుణయాగం చేయనున్నారు. గురువారం శింగనమలలోని రామాలయంలో వరుణయాగం కోసం ఏర్పాట్లు చేశారు. నాలుగేళ్ల క్రితం వర్షాలు పడకపోవడంతో అప్పట్లో శింగనమల రామాలయం వద్ద మూడు రోజులు పాటు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులు వరుణయాగం చేయించారు. చివరి రోజున వర్షం పడింది. ఆతరువాత వర్షాలు సమృద్ధిగా కురిసి శింగనమల చెరువు ఏటా మరువ పారింది. నియోజకవర్గంలో నీటి సమస్య తీరింది. దీంతో మరోసారి వరుణయాగం చేస్తే వర్షాలు పడుతాయన్న నమ్మకంతో వరుణయాగం తలపెట్టారు. కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని ప్రజలందరూ తరలిరావాలని ఎమ్మెల్యే కోరారు.

రేపు మండల మీట్

గార్లదిన్నె: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డీ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

బాధితుడికి ఎమ్మెల్యే రూ.లక్ష ఆర్థికసాయం



లక్ష్మీనారాయణను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుత్తి: ఊబిచెర్ల గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ నాగేశ్వరమ్మ భర్త లక్ష్మీనారాయణకు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. లక్ష్మీనారాయణ కొన్ని రోజులుగా అనారోగ్యంతో కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం రాత్రి కర్నూలుకు వెళ్లి లక్ష్మీనారాయణను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

సంక్షిప్త సమాచారం

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించాలి

బుక్కరాయసముద్రం: పంటల సాగులో రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి పేర్కొన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రంలో కేవీకే దత్తత గ్రామాలైన ఈస్ట్ నరసాపురం, సోదనపల్లి, పోతురాజు కాలువ, చీలకొండపల్లి, సిద్ధిరాచెర్ల రైతులు ఆన్‌లైన్‌లో జార్ఖండ్‌లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం రైతులకు వేరుశనగ కాయలు, జీవన ఎరువులు అందజేశారు. కేవీకే శాస్త్రవేత్తలు సుధారాణి, శశికళ , మాధవి, చందన, ప్రభు, నవీన్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామోత్సవం

గుంతకల్లు రూరల్: గుండాల తండాలో బుధవారం నెట్టికంటి ఆంజనేయస్వామి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధర్మప్రచార రథంలో కొలువదీరిన నెట్టికంటి ఆంజనేయస్వామినికి భక్తులుపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

దొంగ అరెస్టు

యాడికి: ఐరన్ మెటీరియల్ దొంగను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 7న పెద్దపేట సమీపంలో గల విశ్వక్ మినరల్స్ ఫ్యాక్టరీలో ఐరన్ మెటీరియల్ చోరీకి గురైంది. ఫ్యాక్టరీ యజమాని సంతోష్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బుధవారం ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి వాహనాల తనిఖీ సందర్భంగా షెక్షావలి అనే వ్యక్తి మెటీరియల్ తరలిస్తూ పట్టుబడ్డాడు. షెక్షావలిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కూలీలకు పనులు కల్పించాలి

యల్లనూరు: జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్క కూలీకి పనులు కల్పించాలని ఏపీడీ వెంకటరత్నం అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏపీడీ ఉపాధి సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏపీడీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వెంకటాద్రిపల్లి, కాచర్లకుంట గ్రామాల్లో పండ్లతోటలను పరిశీలించారు. ఎంపీడీఓ వీరరాజు, ఏపీఓ షబ్బీర్‌బాషా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతకు పరామర్శ

గుంతకల్లు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైఎస్సార్‌సీపీ పామిడి మండల కన్వీనర్ నారాయణరెడ్డిని వైఎస్సార్‌సీపీ నాయకులు పరామర్శించారు. సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు లోకిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఎస్.భీమలింగప్ప, సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జునశాస్త్రి పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నారాయణ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

రైతు ఆత్మహత్య



ఆదిశేషయ్య (ఫైల్)

తాడిపత్రిటౌన్: యర్రగుంటపల్లె ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రైతు ఆదిశేషయ్య(56) తనకున్న రెండు ఎకరాల పొలంలో కరివేపాకు సాగు చేస్తున్నాడు. కొన్నేళ్లుగా పంట సరిగా రాకపోవడంతో దాదాపు రూ.10 లక్షల వరకు అప్పులు చేశాడు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతుడి కుమారుడు రామాంజనేయులు ఫిర్యాదు మరకు పోలీసులు కేసు నమోదు చేశారు.